నమస్తే తెలంగాణ నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
10 జూలై 2024
పేజీలు 8

**ఇంటర్నెట్ షట్‌డౌన్**

2023లో ప్రపంచ వ్యాప్తంగా 283 ఇంటర్నెట్ షట్‌డౌన్ ఘటనలు నమోదవగా అందులో 116 సార్లు (41 శాతం) భారత్‌లోనే సంభవించాయి. ఈ విషయాన్ని డిజిటల్ హక్కుల కోసం పని చేసే యాక్సెస్ నౌ స్వచ్ఛంద సంస్థ మే 21న వెల్లడించింది. దీంతో వరుసగా ఆరో సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువసార్లు ఇంటర్నెట్‌పై నిషేధం విధించిన దేశంగా భారత్ నిలిచింది. ఇంటర్నెట్ షట్‌డౌన్ వల్ల భారత ఆర్థిక వ్యవస్థకు 1.9 బిలియన్ డాలర్ల నష్టం సంభవించింది.

# నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యపై బెల్లి లలిత పాడిన పాట ఏది?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం

1. స్టేట్‌మెంట్స్
ఎ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత విద్యార్థులకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తెస్తూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులను భాగస్వాములను చేసే లక్ష్యంతో తెలంగాణ జనసభకు అనుబంధ సంస్థగా తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్ అనే సంస్థ ఆవిర్భవించింది
బి. 2004 సాధారణ ఎన్నికల అనంతరం తెలంగాణ విద్యార్థుల్లో నెలకొన్న స్తబ్దత నేపథ్యంలో ఎస్సీ, బీసీ, గిరిజన విద్యార్థి సంఘాల భాగస్వామ్యంతో 2006, ఆగస్టు 8న తెలంగాణ విద్యార్థి సంఘం ఆవిర్భవించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

2. **1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు క్రియాశీల పాత్ర పోషించిన నేపథ్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విద్యార్థులను పూర్తిస్థాయిలో భాగస్వాములను చేసే లక్ష్యంతో 2006, అక్టోబర్ 27న ఆవిర్భవించిన సంస్థ?**
1) తెలంగాణ విద్యార్థి వేదిక
2) తెలంగాణ విద్యార్థుల మహాసభ
3) తెలంగాణ విద్యార్థి సమరభేరి
4) తెలంగాణ విద్యార్థి సమాఖ్య

3. స్టేట్‌మెంట్స్
ఎ. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులను భాగస్వాములను చేసే లక్ష్యంతో 32 తెలంగాణ విద్యార్థి సంఘాలు ఐక్యమై 2008లో తెలంగాణ ఐక్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది
బి. ప్రొ. కోదండరామ్ సూచన మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని రీసెర్చ్ స్కాలర్స్ 2006లో పీ శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ అనే సంస్థ ఆవిర్భవించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

4. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ పార్టీ– దేవానంద స్వామి (1984)
2) మా తెలంగాణ పార్టీ– పీ ఇంద్రారెడ్డి (1997)
3) తెలంగాణ ఫోరం– కే జానారెడ్డి (1992)
4) తెలంగాణ ప్రజాపార్టీ– బెల్లయ్య నాయక్ (1997)

5. **1992లో ఏర్పడిన తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్?**
1) కాకతీయ యూనివర్సిటీలో విప్లవ భావాలు గల విద్యార్థులు
2) ఉస్మానియా యూనివర్సిటీలో విప్లవ భావాలు గల విద్యార్థులు ఏర్పాటు చేసిన సంస్థ
3) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విప్లవ భావాలు గల విద్యార్థులు ఏర్పాటు చేసిన సంస్థ
4) తెలంగాణ ఉద్యమాన్ని సామ్యవాద ధోరణిలో కొనసాగించేందుకు

6. **1969 జై తెలంగాణ ఉద్యమం పుస్తక రచయిత?**
1) ప్రొ. జయశంకర్
2) ఆదిరాజు వెంకటేశ్వరరావు
3) కాళోజీ నారాయణ రావు
4) కొండా మాధవరెడ్డి

7. **ఎర్రకోట నుంచి ఏ ప్రధాన మంత్రి చేసిన ప్రసంగంలో తమ ప్రభుత్వం జార్ఖండ్, ఉత్తరాఖండ్, విదర్భ లాంటి రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకం కాదని చేసిన ప్రకటన తెలంగాణ ఉద్యమానికి జీవత్వాన్ని కలిగించింది?**
1) ఐకే గుజ్రాల్ 2) చంద్రశేఖర్
3) వాజ్‌పేయి 4) హెచ్‌డీ దేవెగౌడ

8. స్టేట్‌మెంట్స్
ఎ. 1982, డిసెంబర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం పార్టీలో 1984, ఆగస్టులో చీలిక ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ (డెమోక్రటిక్) ఆవిర్భవించింది?
బి. 1984లో తెలుగుదేశం పార్టీ, దేశంలోని కాంగ్రెసేతర పార్టీలు 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ' పేరుతో చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో రాష్ట్రపతి జైల్‌సింగ్ జోక్యంతో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శంకర్ దయాళ్ శర్మ ఎన్‌టీ రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా నియమించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

9. **తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలో భారీ బొగ్గు నిల్వలున్నట్లు ఎప్పుడు గుర్తించారు?**
1) 1860వ దశకం 2) 1870వ దశకం
3) 1880వ దశకం 4) 1890వ దశకం

10. **జతపర్చండి.**

| చట్టం | సంవత్సరం |
| --- | --- |
| ఎ. హైదరాబాద్ కౌలుదారు వ్యవసాయ భూముల చట్టం | 1. 1955 |
| బి. ఇనాందారీ రద్దు చట్టం | 2. 1949 |
| సి. హైదరాబాద్ (తెలంగాణ) జాగీర్‌దారీ రద్దు, క్రమబద్ధీకరణ చట్టం | 3. 1950 |

1) ఎ–1, బి–2, సి–3 2) ఎ–3, బి–2, సి–1
3) ఎ–2, బి–1, సి–3 4) ఎ–3, బి–1, సి–2

11. **ఏ సంవత్సరంలో చిన్నారెడ్డి కన్వీనర్‌గా 41 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడిన శాసన సభ వేదిక ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోనియాగాంధీకి ఒక మెమొరాండం ఇచ్చారు?**
1) 1999 2) 2000
3) 2001 4) 2002

12. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) 2004 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రెండో ఎస్ఆర్‌సీకి కట్టుబడి ఉందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడే సందర్భంలో హైదరాబాద్ అంశాన్ని ఢిల్లీలో లేవనెత్తగా తెలంగాణకు హైదరాబాద్ రాజధాని కాకపోతే 1969 పునరావృతమవుతుందని హైదరాబాద్‌లో కేసీఆర్ హెచ్చరించాడు
2) యూపీఏ ప్రభుత్వం 2004లో రూపొందించిన కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో 'అవసరమైన సంప్రదింపుల ద్వారా విస్తృత అంగీకారాన్ని కుదిర్చి సరైన సమయంలో యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చేపడుతుందని పేర్కొన్నది
3) 2004లో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తన ప్రసంగంలో 'సరైన సమయంలో సంప్రదింపుల ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చుతుందని పేర్కొన్నారు
4) సోనియాగాంధీ సూచన మేరకు 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో టీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు




13. **తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా 2008లో లేఖలు అందించినవారు?**
1) దేశంలోని 36 పార్టీలు, మాజీ ప్రధానులు వీపీ సింగ్, చంద్రశేఖర్, దేవెగౌడ, ఐకే గుజ్రాల్
2) దేశంలోని 34 పార్టీలు, మాజీ ప్రధానులు ఐకే గుజ్రాల్, దేవెగౌడ
3) దేశంలోని 32 పార్టీలు, మాజీ ప్రధానులు ఐకే గుజ్రాల్, చంద్రశేఖర్
4) దేశంలోని 38 పార్టీలు, మాజీ ప్రధానులు ఐకే గుజ్రాల్, వీపీ సింగ్

14. **నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాల్లో 2007, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 12 వరకు ఎవరు ఏ పేరుతో పాదయాత్ర చేశారు?**
1) కేసీఆర్, నల్లగొండ గోస
2) ప్రొ. జయశంకర్, నల్లగొండ నకరయాతన
3) గద్దర్, నల్లగొండ పోరుయాత్ర
4) కేసీఆర్, నల్లగొండ నగారా

15. **'తెలంగాణ జాగరణ సేన'....**
1) తెలంగాణ భాష, సంస్కృతిని, అస్థిత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో తెలంగాణ జన సభ ఏర్పాటు చేసిన సైన్యం
2) తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో లక్ష మంది కార్యకర్తలకు శిక్షణ అందించాలనే లక్ష్యంతో టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన వ్యవస్థ
3) తెలంగాణ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే లక్ష్యంతో నక్సలైట్ ఏర్పాటు చేసిన వ్యవస్థ
4) తెలంగాణ వనరులు దోపిడీ కాకుండా రక్షించే లక్ష్యంతో లక్ష మందితో తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేసిన వ్యవస్థ

16. **స్టేట్‌మెంట్స్**
ఎ. నాటి ఆంధ్రప్రదేశ్ క్రీడల శాఖ మంత్రి ఎం సత్యనారాయణ రావు విసిరిన సవాలుకు ప్రతిస్పందనగా కరీంనగర్ ఎంపీ స్థానానికి కేసీఆర్ రాజీనామా చేసిన నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ ఉప ఎన్నిక తెలంగాణకు రెఫరెండం అని వైఎస్సార్ పేర్కొన్న నేపథ్యంలో జరిగిన ఎన్నికలో కేసీఆర్ ఆరు లక్షల మెజారిటీతో గెలిచారు
బి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను పరిశీలించడం కోసం వైస్సార్ 2009, ఫిబ్రవరి 12న ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేశారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

17. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) 2004 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు ఒక కూటమిగా, టీడీపీ, బీజేపీ విడివిడిగా పోటీ చేశాయి
2) 2009 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో టీడీపీ, టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు మహాకూటమిగా ఏర్పడి ఎన్నికల్లో తెలంగాణ అంశాన్ని క్రియాశీలకమైన అంశంగా మార్చడంలో ప్రొ. జయశంకర్ ప్రధాన పాత్ర పోషించారు
3) 2009 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'తెలంగాణ తెచ్చేది మేమే–ఇచ్చేది మేమే' అనే నినాదాన్ని, బీజేపీ 'ఒక ఓటు రెండు రాష్ట్రాలు' అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగాయి
4) 2009 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికల్లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలమని ప్రకటించగా ప్రజారాజ్యం పార్టీ సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నట్లుగా ప్రకటించింది

18. **2009 ఆంధ్రప్రదేశ్ సాధారణ ఎన్నికలు**

| పార్టీ పేరు | గెలిచిన స్థానాలు, ఓట్ల శాతం |
| --- | --- |
| ఎ. కాంగ్రెస్ | 156, 36.56 శాతం |
| బి. టీడీపీ | 42, 28.12 శాతం |
| సి. ప్రజారాజ్యం | 18, 16.22 శాతం |
| డి. టీఆర్ఎస్ | 24, 18.25 శాతం |

**సరికాని అంశాలను గుర్తించండి?**
1) ఎ, డి 2) బి, డి
3) ఎ, సి 4) సి, డి

19. **తల్లి తెలంగాణ పార్టీని స్థాపించింది ఎవరు?**
1) దేవేందర్ గౌడ్ 2) విజయ శాంతి
3) పీ ఇంద్రారెడ్డి 4) గద్దర్

20. **తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీపీఐ పార్టీ కార్యదర్శి నారాయణ తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి చేసిన పాదయాత్ర పేరు?**
1) జన నాట్య మండలి సేన
2) జన చైతన్య యాత్ర
3) జన సంగ్రామ యాత్ర
4) జన జీవన పోరు యాత్ర

21. **వామపక్ష, భావజాలం గల ప్రజా సంఘాలు కలిసి 2010లో గద్దర్ అధ్యక్షతన ఏర్పాటైన సంస్థ?**
1) తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్
2) తెలంగాణ ప్రజా ఫ్రంట్
3) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్
4) తెలంగాణ రెవల్యూషనీ ఫ్రంట్

22. **నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యపై 'తాగబోతే నీళ్లు లేక తుమ్మెదాలో' అనే పాట ద్వారా ప్రజలను చైతన్యపరిచిన కళాకారిణి?**
1) విమలక్క 2) బెల్లి లలిత
3) సంధ్య 4) జయ వింధ్యాల

23. **బతుకుదెరువు కోసం వచ్చిన సీమాంధ్రులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని తెలంగాణకు అన్యాయం చేస్తున్న సంపన్న వర్గాలకే వ్యతిరేకమని పేర్కొంటూ తెలంగాణలో స్థిరపడ్డ సీమాంధ్రులు 2008లో ఏర్పాటు చేసిన సంస్థ?**
1) సీమాంధ్ర సెటిలర్స్ ఫ్రంట్
2) సీమాంధ్ర మహాజన ఫ్రంట్
3) తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్
4) తెలంగాణ సీమాంధ్ర ఫ్రంట్

24. **2009లో తెలంగాణ విమోచన సమితిని స్థాపించింది ఎవరు?**
1) కపిలవాయి దిలీప్ కుమార్
2) ఆలె నరేంద్ర
3) ఆర్ విద్యాసాగర్ రావు
4) ప్రొ. కోదండరాం

25. **2009 సాధారణ ఎన్నికల సందర్భంలో నాటి ముఖ్యమంత్రి వైస్సార్ కాంగ్రెస్ కాకుండా మహాకూటమి అధికారంలోకి వచ్చి తెలంగాణ ఏర్పాటు జరిగితే హైదరాబాద్ వెళ్లాలంటే పాస్‌పోర్టులు తీసుకోవాల్సి వస్తుందని కృష్ణా, గోదావరి నదుల్లోకి నీరు రాక సీమాంధ్ర ఎడారిగా మారుతుందని ఏ సబలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు?**
1) పులివెందుల బహిరంగ సభ
2) రాజంపేట బహిరంగ సభ
3) నంద్యాల బహిరంగ సభ
4) కుప్పం బహిరంగ సభ

26. **హైదరాబాద్ ఫ్రీ జోన్ అంటూ 2009, అక్టోబర్ 9న తీర్పునిచ్చిన కోర్టు?**
1) హైకోర్టు సింగిల్ బెంచ్
2) హైకోర్టు డివిజన్ బెంచ్
3) సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్
4) సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్

27. **కేసీఆర్ శవయాత్రలో పాల్గొంటారో, తెలంగాణ జైత్రయాత్రలో పాల్గొంటారో తేల్చుకోవాల్సింది తెలంగాణ ప్రజలే అని కేసీఆర్ ఏ సభలో అన్నాడు?**
1) కరీంనగర్ గర్జన
2) సిద్దిపేట గర్జన
3) మహబూబ్‌నగర్ గర్జన
4) ఇంద్రవెల్లి గర్జన

### సమాధానాలు

1-3, 2-1, 3-3, 4-4, 5-2, 6-2, 7-4, 8-2, 9-3, 10-4, 11-2, 12-3, 13-1, 14-4, 15-2, 16-4, 17-1, 18-2, 19-2, 20-2, 21-2, 22-2, 23-3, 24-1, 25-3, 26-3, 27-2,

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

